
క్లుప్తంగా

జాతీయస్థాయిలో రాణించాలి



హసన్‌పర్తి: క్రీడాకారులు జాతీయ స్థాయిలోనూ రాణించాలని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం ఆకాంక్షించారు. కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఇంటర్ కాలేజీయట్ పురుషుల టోర్నమెంట్ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా రామచంద్రం మాట్లాడుతూ క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని చెప్పారు. క్రీడల్లో చురుకుగా పాల్గొనడం వల్ల ఒత్తిడిని అధిగమించవచ్చని వివరించారు. అనంతరం విజేతలకు మెమొంటోలు, ప్రశంస పత్రాలు, షీల్డ్‌లు అందజేశారు. కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి, ప్రొఫెసర్ వెంకటయ్య, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ రమేష్‌రెడ్డి, రిజిస్ట్రార్ కోమల్‌రెడ్డి, కిట్స్ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ ప్రభాకరాచారి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలు అవసరం



కాజీపేట రూరల్: నవతరం నూతన ఆవిష్కరణలు దేశాభివృద్ధికి ఎంతో అవసరమని బాల వికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరిరెడ్డి అన్నారు. కాజీపేట ఫాతిమానగర్ బాలవికాస ట్రైనింగ్ సెంటర్‌లో అనాథ, వితంతుల పిల్లలు, పేద విద్యార్థులకు బాలవికాస ఆధ్వర్యంలో అమెజాన్ కంపెనీ, సమ సంస్థ సహకారంతో 150 ల్యాప్‌టాప్‌లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమ కో ఫౌండర్ నితీష్ బెంగళూర్ నుంచి జూమ్ ద్వారా మాట్లాడుతూ అమెజాన్ సంస్థ ఉద్యోగుల ల్యాప్‌టాప్‌లను సమ సంస్థ అప్‌డేట్ చేసి బాల వికాసకు అందించినట్లు వివరించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ లత, ఐటీ మేనేజర్ శివరాం, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన విద్యార్థి సదస్సు



హసన్‌పర్తి: నగరంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన 'జాతీయ స్థాయి విద్యార్థి సాంకేతిక సింపోజియం' సంశోధిని -25 శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రోగ్రాం కన్వీనర్ ప్రొఫెసర్ ఎం.శ్రీలత మాట్లాడుతూ సమాజ ప్రయోజనాల కోసం సృజనాత్మక ఆలోచనలను అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ అంశాల్లో సాంకేతిక ప్రదర్శనలు ప్రదర్శించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కోమల్‌రెడ్డి, డాక్టర్ మధుకర్‌రెడ్డి, డాక్టర్ సునీల్, ప్రతాప్‌రెడ్డి, ప్రభాకరాచారి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నాం..



హన్మకొండ: వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో లో వోల్టేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఈ మేరకు హనుమకొండ నక్కలగుట్టలోని టీజీ ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్‌రెడ్డిని శనివారం కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు, సదుపాయాలు, అవసరాలపై వినతి పత్రం అందించారు. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేస్తే లో వోల్టేజ్ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.

యూనివర్సిటీస్ ఎంప్లాయీస్ నూతన కమిటీ


రాంచందర్


రవికుమార్

కేయూ క్యాంపస్: తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అసోసియేషన్ కేయూ అధ్యక్షుడిగా ఏ.రాంచందర్, కార్యదర్శిగా దేశిని రవికుమార్ ఎన్నికయ్యారు.

టెక్నీషియన్ -2 హఠాన్మరణం



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని టెక్నీషియన్ -2 సయ్యద్ అక్రమ్ శనివారం ఉదయం గుండె పోటుతో మరణించారు. కేయూ కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తూ యూనివర్సిటీలోని ఎంప్లాయీస్ క్వార్టర్స్‌లో నివాసం ఉండే సయ్యద్ అక్రమ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ అస్వస్థతకు గురికాగా, ఎంజీఎంకు తరలించగా అప్పటికే మృతిచెందారు. ఆయన మృతికి కేయూ మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి, హాస్టళ్ల డైరెక్టర్ ఎల్‌పీ.రాజ్‌కుమార్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రమణ, కేయూ ఎన్జీఓ అధ్యక్షుడు బుర్ర నవీన్‌కుమార్, జనరల్ సెక్రటరీ వల్లాల తిరుపతి సంతాపం ప్రకటించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

బీసీ బంద్ విజయవంతం

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల పిలుపు మేరకు నగరవ్యాప్తంగా శనివారం బంద్ పాటించారు. ఈ సందర్భంగా అధికార కాంగ్రెస్‌తో పాటు బీఆర్‌ఎస్, బీజేపీ, వామపక్ష పార్టీలు, కుల, ప్రజా సంఘాల నాయకులు బంద్‌లో పాల్గొన్నారు. దాంతో ఆర్టీసీ బస్సులు నడవలేదు. విద్యా సంస్థలు తెరుచుకోలేదు. వ్యాపార, వాణిజ్య సముదాయాలు మూసే ఉన్నాయి. ఈ క్రమంలో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. - సాక్షి నెట్‌వర్క్


హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద నిరసన తెలుపుతున్న బీసీ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు


హన్మకొండ: ఓబీసీ ఆధ్వర్యంలో ర్యాలీ తీస్తున్న బీసీ సంఘం నాయకులు


ర్యాలీలో పాల్గొన్న న్యాయవాదులు


పోచమ్మమైదాన్ నుంచి వరంగల్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు


బంద్‌కు మద్దతు పలుకుతున్న వరంగల్ ఆర్‌ఓ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ రైటర్లు


బైక్ ర్యాలీలో బీసీ సంఘం నాయకులు


కాజీపేట పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు


హనుమకొండ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించిన ఏఐటీయూసీ, బీఆర్‌ఎస్, టీడీపీ నాయకులు


ఖిలా వరంగల్: నినాదాలు చేస్తున్న బీసీ సంఘాల నేతలు


బైక్‌ర్యాలీలో పాల్గొన్న వామపక్ష నాయకులు


పోచమ్మమైదాన్ కూడలిలో మానవహారం నిర్వహిస్తున్న మున్నూరుకాపు సంఘం నాయకులు

విద్యుత్ సమస్యల పరిష్కారానికి లోకల్ కోర్టు


వినియోగదారుల నుంచి వినతి పత్రం స్వీకరిస్తున్న వేణుగోపాలచారి

హన్మకొండ: విద్యుత్ వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు లోకల్ కోర్టు నిర్వహిస్తున్నట్లు టీజీ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్‌ఎఫ్) చైర్మన్ ఎన్‌వీ.వేణుగోపాల చారి తెలిపారు. వరంగల్ టౌన్ డివిజన్ ఆరెపల్లి సబ్ స్టేషన్‌లో శనివారం లోకల్ కోర్టు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారమే ఫోరం ప్రధాన లక్ష్యమన్నారు. సమస్యలను మొబైల్, వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. లోకల్ కోర్టులో సీజీఆర్‌ఎఫ్ టెక్నికల్ మెంబర్ కె.రమేష్, ఫైనాన్స్ మెంబర్ ఎన్.దేవేందర్, వరంగల్ సర్కిల్ ఎస్.ఈ. కె.గౌతమ్ రెడ్డి, డీ.ఈ. ఎస్.మల్లికార్జున్, ఏడీఈ టి.సురేష్, ఏఈలు పి.రాజు, వి.రవీందర్, కె.తిరుపతి, ఎ.అజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల గొంతుక మద్దికాయల ఓంకార్


నివాళులర్పిస్తున్న రైతు సంఘం నాయకులు

వరంగల్ చౌరస్తా: అలుపెరగని ఉద్యమ నేతగా, ప్రజల సమస్యలపై అసెంబ్లీలో గొంతెత్తి వినిపించిన ప్రజా నాయకుడు మద్దికాయల ఓంకార్ అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ కొనియాడారు. ఓంకార్ వర్ధంతిని పురస్కరించుకొని అబ్బనికుంట రైతు సంఘం భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శనివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భూమిలేని నిరుపేదలతో వేల ఎకరాల పోడు భూమిని సాగు చేయించి దేశ ప్రజలకు ఆహారాన్ని అందించారని గుర్తుచేశారు. తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు సిరుల రవీందర్, సోమిడి సాంబయ్య, మోకిడె పేరయ్య, తిరుపతి, సుధాకర్, రవీందర్ పాల్గొన్నారు.

ఘనంగా ధన్వంతరి జయంతి


హన్మకొండ: ధన్వంతరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న సెలూన్ అసోసియేషన్ సభ్యులు

హన్మకొండ: ధన్వంతరి జయంతిని సందర్భంగా హనుమకొండ చౌరస్తాలో ధన్వంతరి చిత్రపటానికి సెలూన్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగవెల్లి సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, అసోసియేషన్ ప్రతినిధులు శనివారం పూలమాలలు వేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల కుల దైవం ధన్వంతరి అని అన్నారు. కార్యక్రమంలో సెలూన్ అసోసియేషన్ కోశాధికారి వనపర్తి రాజేంద్ర ప్రసాద్, ప్రచార కార్యదర్శి కురిమిల్లా రమేష్, నాయకులు ఎలకంటి శ్రీనివాస్, కపిల్ రమేష్, శ్రీరాముల నరేందర్, రాచకొండ వెంకటేష్, కామోజీ జగన్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవారి జయంతి

హసన్‌పర్తి: ధన్వంతరి అమ్మవారి జయంతిని ఎర్రగట్టు వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నిర్వహించారు. నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి



హన్మకొండ: అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. 58వ డివిజన్ హనుమకొండ శ్రీలక్ష్మీనగర్, శ్రీనగర్ కాలనీ, రాఘవేంద్ర కాలనీల్లో రూ.1.65 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణాలకు మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్ ఇమ్మడి లోహితతో కలిసి ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మునుపెన్నడూ జరగని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతోందని వివరించారు. కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కాలనీల వాసులు పాల్గొన్నారు.

ఆంగ్ల భాషా నైపుణ్యాలు పెంచుకోవాలి



విద్యారణ్యపురి: ఇంగ్లిష్ భాషా నైపుణ్యాలను అధ్యాపకులు పెంపొందించుకోవాలని హనుమకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గుర్రం శ్రీనివాస్ సూచించారు. కేడీసీలో ఇంగ్లిష్ విభాగం ఆధ్వర్యంలో చోటాభీమ్.. భాషా అభ్యసనకు స్ఫూర్తి అనే అంశంపై శనివారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు.వర్క్‌షాప్‌లో అధ్యాపకులు సత్యనారాయణ, భూక్య శ్రీనివాస్ రాథోడ్, శ్రీనాథ్, రాంభాస్కర్ రాజు పలు అంశాలపై విశ్లేషించారు. వర్క్‌షాప్‌లో లిటరరీ క్లబ్ కన్వీనర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఆంగ్ల విభాగం అధిపతి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

25నుంచి 'జాగృతి జనం బాట'

నయీంనగర్: సామాజిక తెలంగాణ, సమాన న్యాయం కోసం నడుం బిగించిన ప్రజా నాయకురాలు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత నాయకత్వంలో ఈనెల 25న నిజామాబాద్ నుంచి తెలంగాణలోని 33 జిల్లాల్లో జాగృతి ఆధ్వర్యంలో జనం బాట నిర్వహించనున్నట్లు తెలంగాణ ఆదివాసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు తెలిపారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో రాజు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకొని కవిత రాజకీయ పోరాటం చేస్తారని చెప్పారు.

సంక్షిప్తంగా

పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

హన్మకొండ చౌరస్తా: దీపావళి పండుగ సందర్భంగా హనుమకొండ 5వ డివిజన్ పరిధిలోని హనుమాన్‌నగర్ ఫేజ్ -1 కాలనీలో శ్రీసాయి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు శనివారం చీరలు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, సభ్యులు కే.శ్రీనివాసరెడ్డి, మొట్ల మనోహర్, ముత్తినేని రమేష్, దూలం రాంబాబు, సాంబయ్య, రఘుపతి పాల్గొన్నారు.

శాంతినగర్‌లో..

ఖిలా వరంగల్: శాంతినగర్‌లో శ్రీమాత స్వచ్ఛంద సంస్థ గౌరవ అధ్యక్షురాలు, స్థానిక కార్పొరేటర్ ముస్కమల్ల అరుణ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు శనివారం చీరలు పంపిణీ చేశారు. మల్లిక, సంజీవరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజు, జవాన్ జీవన్ పాల్గొన్నారు.

పార్కునకు కటింగ్ మిషన్ వితరణ

జులైవాడ: న్యూ మిలీనియం బ్యాంక్ కాలనీ పార్కు అభివృద్ధి, పార్కు నిర్వహణ కోసం మిలీనియం కాలనీ వాకర్స్ ఆధ్వర్యంలో గ్రాస్ కటింగ్ మిషన్‌ను స్థానిక కార్పొరేటర్ మానస ఆధ్వర్యంలో ఏఈ రమేష్‌కు వాకర్స్ అందజేశారు. వెంకటేశ్వర్లు, థామస్ రెడ్డి, సుధాకర్, సత్యనారాయణ, శంకర్ పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

నయీంనగర్: సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ గోపాలపురం ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ హనుమకొండ సహకారంతో 53వ డివిజన్ సమ్మయ్య నగర్ కమ్యూనిటీ హాల్‌లో నిరుపేద మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని కార్పొరేటర్ సోదా కిరణ్, జిల్లా సంక్షేమ అధికారి కె.జయంతి శనివారం ప్రారంభించారు. హనుమకొండ ట్రిబ్యునల్ సభ్యులు కె.అనితారెడ్డి, బత్తుల కరుణ, అసోసియేషన్ బాధ్యులు దామెర నర్సయ్య, తేరాల యుగంధర్, రజని, రాజేందర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

భద్రకాళి దేవాలయానికి గోవుల అందజేత

హన్మకొండ కల్చరల్: భద్రకాళి దేవాలయం గోశాలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లిదండ్రులు దొంతి కాంతమ్మ, నర్సింహారెడ్డి జ్ఞాపకార్థం గోవులను అందజేశారు. ఈ మేరకు దేవాలయ పరిశీలకుడు క్రాంతికుమార్, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్‌కుమార్‌రెడ్డి, పూర్ణచందర్, మయూరి సమక్షంలో ఆవు, దూడను అందజేశారు.

పిచ్చిమొక్కల తొలగింపు

హసన్‌పర్తి: వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం హసన్‌పర్తి పెద్ద చెరువు కట్టపై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, ప్రధాన కార్యదర్శి ఆరెల్లి వెంకటస్వామి, కోశాధికారి కోడెల మురళి, ఉపాధ్యక్షుడు ఎడ్ల సుధాకర్, సహాయ కార్యదర్శి సతీష్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు వెంకటేశం, సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు సహకరించాలి

కాజీపేట అర్బన్: గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ పరిధిలోని న్యూశాయంపేట ప్రధాన కూడలి ఇందిరాగాంధీ బొమ్మ నుంచి రైల్వే గేట్ వరకు రోడ్డు విస్తరణకు ప్రజలు సహకరించాలని కార్పొరేటర్ మామిండ్ల రాజు కోరారు. మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా రోడ్డు విస్తరణతోనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

పద్మావతి నగర్ కాలనీ కమిటీ ఎన్నిక

హసన్‌పర్తి: పద్మావతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా కిరణ్‌కుమార్, కోశాధికారిగా నరోత్తంరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా వీరారెడ్డి, బండి వెంకటయ్య, తోట నాగరాజు, మూల దేవేందర్, కుమ్మరి సుభాష్, గొల్ల సాంబయ్య, మారుపాటి శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, పెద్దమ్మ సురేష్, ఆవునూరి స్వామి, సత్యం, చకిలం చంద్రశేఖర్‌ను ఎన్నుకున్నట్లు వివరించారు.